పత్రికాప్రకటన                                                                 కాకినాడ, ఆగస్టు 29, 2018.

జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన కాటి బాబిని (19 సంవత్సరాలు )అదే గ్రామానికి చెందిన అగ్రకులస్తులు ఆగస్టు 25వ తేదీన కొట్టడం వలన అతనిని జిజిహెచ్ సర్జికల్ వార్డు-2లో వైద్యం నిమిత్తం చేర్పించారు. ఎస్‌సి, ఎస్‌టి ఛైర్మన్ కారెం శివాజీ సదరు బాధితుడు కాటి బాబిని జిజిహెచ్‌లో బుధవారం మధ్యాహ్నం వచ్చి పరామర్శించారు. ఓ.సీలకు ఎస్‌సిలకు పాత గొడవలు మూలంగా ఈ నెల 25వ తేదీన ఒంటరిగా వెళుతున్న బాబిని కొట్టారని అతను ఛైర్మన్‌కు తెలిపారు. ఛైర్మన్ శివాజీ కాటి బాబికి వైద్య ఖర్చుల నిమిత్తం 50 వేల రూపాయలు చెక్కును అందజేసి బ్యాంకు ఖాతా తెరిపించాలని జగ్గంపేట తహశిల్దార్ ఎల్.శివమ్మను ఆదేశించారు. దెబ్బలు తగిలిన వెంటనే వెళ్ళి వివరాలు నమోదు చేయాలని, కానీ 28వ తేదీన బాధితుడిని పరామర్శించడానికి వెళ్ళడం ఏమిటని ఛైర్మన్ ప్రశ్నించారు. బాబికి మెరుగైన వైద్య సేవలు అందజేయాలని ఛైర్మన్ జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. రాఘువేంద్రరావుకు సూచించారు.

ఈ కార్యక్రమంలో  సాంఘిక సంక్షేమ శాఖ డిడి శోభారాణి, ధనరాజ్ శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )